రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డాక్టర్ కిశోర్‌కుమార్, ఫౌండేషన్ల ప్రతినిధులు

ఎంజీఎంలో మెగా రక్తదాన శిబిరం

105 యూనిట్ల రక్తం సేకరణ

వరంగల్‌చౌరస్తా, మార్చి 21: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం యువనేతాజీ ఫౌండేషన్, నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ అక్టివిటీస్(నిఫా) ఆధ్వర్యంలో ఎంజీఎం దవాఖానలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. షాహిద్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన సంవేదన-2 కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా ఎంజీఎం దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్‌కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. యువత ఎక్కువ సంఖ్యలో ఉన్న మనదేశంలో రక్తం కొరత ఏర్పడడం బాధాకరమన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఫౌండేషన్ ప్రతినిధి కొత్తకొండ అరుణ్, నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కే యాదవరాజు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ను స్మరించుకుంటూ 20 దేశాల్లో సంవేదన-2 కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ శిబిరంలో 105 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఎంజీఎం హాస్పిటల్ బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశాదేవి తెలిపారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన కానిస్టేబుళ్లు కన్నె రాజు, బొట్టు కమలాకర్‌ను అభినందించారు. కార్యక్రమంలో సామాజిక వేత్త టీవీ అశోక్‌కుమార్, వాగ్దేవి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎస్‌పీఎఫ్ ఎస్సై తిరుపతిరెడ్డి, ఫౌండేషన్ సభ్యులు అలువాల పృథ్వీ, రాజ్‌కుమార్, సంతోష్, రాంప్రసాద్, రవికుమార్, సృజన, జ్యోతి, భావన పాల్గొన్నారు.

25 నుంచి రాష్ట్రస్థాయి రైతు మేళా

ఖిలావరంగల్, మార్చి 21: ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు రంగశాయిపేటలో రాష్ట్ర స్థాయి రైతు మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ సత్యశారద తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె ఎఫ్‌పీవోఎస్ రాష్ట్ర స్థాయి రైతు మేళాపై సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎఫ్‌వోపీ ఉత్పత్తులను ప్రదర్శించడానికి, రైతు సాధికారతను ప్రోత్సహించడానికి ఈ మేళా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మూడు రోజులపాటు జరిగే మేళాను అధికారులు విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం మేళా ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఏవో అనురాధ, డీఆర్డీవో పీడీ కౌసల్యాదేవి, హెచ్‌వో సంగీతలక్ష్మి, జీఎం రమేశ్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఫిషరీస్ నాగమణి ఉన్నారు. అలాగే, ఎల్ఆర్ఎస్‌పై రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి దానకిశోర్ హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై విచారణ

రికార్డులను పరిశీలిస్తున్న అధికారి పట్టాభి

ఖానాపురం, మార్చి 21: మండలంలోని దబ్బీర్‌పేట ప్రాథమిక పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడి పనితీరుపై డీఈవో ఆదేశాల మేరకు శుక్రవారం విచారణ చేపట్టారు. దబ్బీర్‌పేట ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఓ ఉపాధ్యాయుడు తరచూ గైర్హాజర్ అవుతూ పూర్తి వేతనం పొందుతున్నాడు. ఈ విషయాన్ని నమస్తే తెలంగాణ వెలుగులోకి తెచ్చింది. కలెక్టర్, డీఈవో విచారణకు ఆదేశించగా, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో విచారణ వాయిదా పడింది. కోడ్ ముగిసిన నేపథ్యంలో విచారణ చేపట్టాలని గీసుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పట్టాభిని డీఈవో ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టాభి పాఠశాలకు చేరుకుని రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా గ్రామస్తులతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. నివేదికను కలెక్టర్, డీఈవోకు అందజేయనున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:9908432153 & 7288826032.
NTW-6572

గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్
★ గోపాలపురం (HNK), 0% వడ్డీతో సులభ వాయిదాలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకోండి. KUDA Approved గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్ (2BHK) సెల్: 6305185315.
NTW-332483

WANTED TEACHERS
★WANTED TEACHERS For High School Section with B. Ed., & For Primary Section with Graduation. Send your Resume Whatsapp:9949033066/9989429744.
NTW-482

CHANGE OF NAME
★I, PUSHPALATHA (Old Name) H.NO. 1 - 1 - 43 / B Door NO.202, 2nd Floor Anurag Enclave, Chaitanyapuri Colony, Hanumakonda Dist. have Changed my name from PUSHPALATHA (Old Name) to PARAKUTTH PUSHPALATHA(New Name) w/o SIVARAMAN VENKATAKRISHNAN for all purposes.
NTW-6573

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

LOST OF DOCUMENTS
★I SANJAR UNNISA BEGUM w/o Mohammed Hussain, H No. 14-6-45 Nizampura, Warangal Dist-506002. Lost my Original Gift deed D.NO. 1296/1983 of SRO, Warangal (R.O) while travelling from Nizam pura Mandi bazar to Charbowli On. 15-03-2025 in Auto Rickshaw. If anybody found please inform me.Cell: 9848886278.
NTW-6574

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

టెన్త్ పరీక్షలు షురూ..

మొదటి రోజు ప్రశాంతం
సెంటర్లను సందర్శించిన కలెక్టర్, అదనపు కలెక్టర్
పకడ్బందీ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచన
మాస్‌కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు

గిర్మాజీపేట/గీసుగొండ/సంగెం/నల్లబెల్లి, మార్చి 21: జిల్లావ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు తెలుగు పరీక్షకు 99.8 శాతం విద్యార్థులు హాజరైనట్లు డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ తెలిపారు. జిల్లాలోని 49 కేంద్రాల్లో 9,237 విద్యార్థులకు 9,222 మంది హాజరు కాగా, 15 మంది గైర్హాజరైనట్లు డీఈవో వెల్లడించారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈవో చెప్పారు. గీసుగొండ మండలకేంద్రంతోపాటు ధర్మారం జడ్పీహెచ్ఎస్‌ను కలెక్టర్ సత్యశారద తనిఖీ చేశారు. ఎగ్జామ్ సెంటర్ల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పిల్లలకు ఓఆర్ఎస్ అందించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. విద్యార్థులను తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష హాలులోకి పంపాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, క్యాలుక్ లెటర్లను అనుమతించొద్దన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గీసుగొండ మండలంలో 567 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, ఒకరు గైర్హాజర్ అయినట్లు ఎంఈవో సాంబయ్య తెలిపారు. అలాగే, సంగెం జడ్పీహెచ్ఎస్, గవిచర్ల మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తనిఖీ చేశారు. తాగునీటి సౌకర్యం తదితర వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను ఆమె పరిశీలించారు. అలాగే, నల్లబెల్లి మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో 144, కారుణ్యజ్యోతి పాఠశాలలో 240 మంది పరీక్ష రాసేందుకు అధికారులు అనుమతిచ్చారు. అయితే, కారుణ్యజ్యోతి సెంటర్‌కు 240 మంది విద్యార్థులను కేటాయించడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, నల్లబెల్లి జడ్పీహెచ్ఎస్ సెంటర్‌లో పరీక్షకు హాజరైన రుద్రగూడెంలోని కాకతీయ గురుకులానికి చెందిన విద్యార్థి ఈశ్వర్ అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అధికారులు వైద్య సిబ్బందితో చికిత్స అందించారు. గంట తర్వాత మళ్లీ పరీక్ష రాశాడు.

సంగెం సెంటర్‌లో తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

గీసుగొండ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, మార్చి 21: జిల్లాలోని 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, వికలాంగ, మైనార్టీ విద్యార్థులు రెన్యువల్, ఫ్రెష్ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పీ భాగ్యలక్ష్మి తెలిపారు. www.telanganaepass.gov.inలో ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

విదేశీ విద్యానిధి పథకానికి దరఖాస్తులు

జిల్లాలోని పేద ఎస్సీ విద్యార్థుల నుంచి విదేశీ విద్యానిధి పథకం ద్వారా ఆర్థిక సాయం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భాగ్యలక్ష్మి తెలిపారు. డిగ్రీ, పీజీలో 60 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్‌కొరియా దేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యనభ్యసించడానికి ప్రభుత్వం రూ. 20 లక్షలు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. www.telanganaepass.cgg.gov.inలో మే 19లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

దస్రుతండా అంగడి రూ. 16.51 లక్షలు

గీసుగొండ, మార్చి 21: మండలంలోని కొమ్మాల అంగడి వాటాలో భాగంగా దస్రుతండాకు కేటాయించిన 6 వారాలకు శుక్రవారం దస్రుతండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీవో ప్రభాకర్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన బాదావత్ మోతీలాల్ రూ. 16.51 లక్షలకు టెండర్ దక్కించుకున్నాడు. ప్రతి శనివారం జరిగే ఈ సంతకు 6 వారాల రాదారికి అనుమతి ఇచ్చినట్లు ఎంపీవో పేర్కొనారు.

23న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కరీమాబాద్, మార్చి 21: హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఈ నెల 23న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సారంపెల్లి వాసుదేవరెడ్డి తెలిపారు. ఫోర్టు రోడ్డులోని రోటరీ క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 1970 నుంచి 2025 వరకు దాదాపు 55 ఏళ్లు ఎస్ఎఫ్ఐలో అధ్యక్ష, కార్యదర్శులుగా పని చేసిన వారందరితోపాటు ఎస్ఎఫ్ఐ కుటుంబ సభ్యులందరితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం వాల్ పోస్టర్లు, పాటల సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈసంపెల్లి బాబు, తెబారె ఉప్పలయ్య, రాగుల రమేశ్, మేరుగు అశోక్, గోనె యువరాజు, గానుగాటి గంగాధర్, బీరెడ్డి సాంబశివ, బోగి సురేశ్, చుక్క ప్రశాంత్, గడ్డం రవి పాల్గొన్నారు.

చెత్తను డ్రైనేజీల్లో వేయొద్దు

కరీమాబాద్, మార్చి 21: ప్రజలు చెత్తను డ్రైనేజీల్లో వేయొద్దని వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరపల్ల రవి కోరారు. డివిజన్ పరిధిలోని పలుచోట్ల శుక్రవారం ఆయన డ్రైనేజీలను పరిశీలించి దోమలు వ్యాప్తి చెందకుండా మందు పిచికారీ చేయించారు. ప్రజలు చెత్తను జీడబ్ల్యూఎంసీ కార్మికులకు అందజేయాలని కోరారు. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు.

టెండర్లకు ఆహ్వానం

గిర్మాజీపేట, మార్చి 21: జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఉన్న 670 అంగన్‌వాడీ కేంద్రాలకు ఏప్రిల్-2025 నుంచి మార్చి-2026 వరకు కందిపప్పు సరఫరా కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి బీ రాజమణి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన సరఫరాదారులు ఈ నెల 28లోగా పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఆమె సూచించారు.

ఆలయానికి భూమి కేటాయించాలి

సంగెం, మార్చి 21: సేవాలాల్ మహరాజ్ ఆలయానికి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎకరం భూమి కేటాయించాలని మాజీ జడ్పీటీసీ, సేవాలాల్ మహరాజ్ జయంతి చైర్‌పర్సన్ గుగులోత్ వీరమ్మ కోరారు. శుక్రవారం ఆమె తహసీల్దార్ రాజ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలో దాదాపు బంజారుల జనాభా 12 వేలు ఉందన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్‌ను పూజించేందుకు, ఉత్సవాలు చేపట్టేందుకు వీలుగా భూమి కేటాయించాలని తహసీల్దార్‌ను కోరారు.

జాతీయ వైదిక జ్యోతిష్య సమ్మేళనానికి ఆహ్వానం

నెక్కొండ, మార్చి 21: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వాస్తు జ్యోతిష్య పండితుల ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 23న జరగనున్న జాతీయస్థాయి వైదిక జ్యోతిష్య సమ్మేళనానికి మండలకేంద్రానికి చెందిన జ్యోతిష్య వాస్తు పండితుడు శ్రవణ్‌శాస్త్రి బూరుగుపల్లికి ఆహ్వానం అందింది. ఆదివారం విజయవాడలో శ్రీవిశ్వాస నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సమకాలిన వాస్తు, జ్యోతిష్యంపై చర్చాగోష్టి ఉంటుందని శ్రవణ్‌శాస్త్రి పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసరాల అందజేత

రాయపర్తి, మార్చి 21: మండలంలోని జయరాంతండా(ఎస్)కు చెందిన బానోత్ బీకీ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, వంటనూనె, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో పరుపాటి రవీందర్‌రెడ్డి, బానోత్ రవీందర్, పద్మ, గబ్బెట యాకయ్య, రమేశ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రావొద్దు : డీపీవో

ఖానాపురం, మార్చి 21: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని డీపీవో కల్పన అన్నారు. మండలంలోని ఖానాపురం, రాగంపేట, రంగాపురంలో శుక్రవారం ఆమె నర్సరీలు, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. గ్రామాల్లో రోజూ పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. కార్యదర్శులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో సునీల్ రాజ్‌కుమార్, కార్యదర్శులు సుప్రజ, అబేద ఉన్నారు.

ఖానాపురంలో నర్సరీని పరిశీలిస్తున్న డీపీవో కల్పన

ఎస్‌టీపీల నిర్మాణాలకు స్థలాలు ఎంపిక చేయాలి

ఎస్‌టీపీ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్, మార్చి 21: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేయాల్సిన ఎస్‌టీపీల కోసం స్థలాలను శుక్రవారం మేయర్ గుండు సుధారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆరెపల్లిలోని వ్యవసాయ కేంద్రంలో ఉన్న స్థలం, బొల్లికుంట ప్రాంతంలోని ప్రభుత్వ భూమిని అధికారులతో కలిసి సందర్శించారు. ఎస్‌టీపీల ఏర్పాటుకు గుర్తించిన జోన్లలో స్థలాలను ఎంపిక చేశామని, మిగితా ఎస్‌టీపీల కోసం స్థలాలను త్వరగా గుర్తించాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈలు శ్రీనివాస్, మహేందర్, డీఈలు రంగారావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని మేయర్ సుధారాణి హెచ్చరించారు. కరీమాబాద్ వాటర్‌ట్యాంక్‌ను ఆమె తనిఖీ చేసి, నీటి సరఫరాలో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉర్సు, కరీమాబాద్ వాటర్ ట్యాంక్‌లో నీటి సరఫరా నిలిచిపోయిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. వాల్వ్ సమస్య రావడంతో సరఫరా నిలిచిపోయిందని అధికారులు వివరించారు. సమస్య తలెత్తితే వెంటనే అధికారులు స్పందించి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాగునీటి సరఫరాలో సమస్యను పరిష్కరించే బాధ్యత ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్లదే అన్నారు. కార్యక్రమంలో ఏఈ ముజామిల్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించాలి

కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మార్చి 21: స్వచ్ఛ సర్వేక్షణ్-2024పై ఫీడ్ బ్యాక్ అందించేలా అవగాహన కల్పించాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మెప్మా సీవోలతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె దిశానిర్దేశం చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ఫీడ్ బ్యాక్ కేటగిరీలో ఎక్కువ మార్కులు వచ్చేలా ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రజలు తమ అభిప్రాయాలను నమోదు చేసేలా సీవోలు కృషి చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రాయితీ ఈ నెల 31తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు పెద్ద సంఖ్యతో వినియోగించుకునేలా ఆర్పీలు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. ఆస్తి, నల్లా పన్ను బకాయిదారులకు నోటీసులు అందించి, పన్ను చెల్లించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్‌రావు, టీఎంసీ రమేశ్, సీవోలు సఫియా, శ్రీలత, సకినాల రమేశ్, స్వాతి, అలీ పాల్గొన్నారు.

శాంతిని కోరే కవి సమ్మేళనం ఆదర్శనీయం

ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సురేశ్‌లాల్

మాట్లాడుతున్న ప్రొఫెసర్ సురేశ్‌లాల్

పోచమ్మమైదాన్, మార్చి 21: శాంతిని కోరుతూ ఏటా నిర్వహిస్తున్న కవి సమ్మేళనాలు అందరికీ ఆదర్శనీయమని సంస్థ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్ అన్నారు. ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండలో శుక్రవారం వరల్డ్ పీస్ పోయెట్స్ మీట్ నిర్వహించారు. 'ప్రపంచానికి కవులు ఏమవుతారు' శీర్షికపై కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. ముందుగా శాంతి జెండా ఎగరువేసి, శాంతిగీతం ఆలపించారు. సంస్థ వ్యవస్థాపకుడు, చైర్మన్ సిరాజోద్దీన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సురేశ్‌లాల్ మాట్లాడారు. ఇలాంటి శాంతి కవి సమ్మేళనాలు ప్రపంచ దేశాలకు దిక్సూచీగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వందలాది మంది కవులు తెలుగు, ఇంగ్లిషు, హిందీ, ఉర్దూ భాషల్లో వారి కవితలు వినిపించారు. ఉత్తమ కవితలకు హనుమకొండ సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్‌కుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా వాసిరెడ్డి కృష్ణారావు, చందనాల సుమిత్ర, కోడెం సురేందర్ వ్యవహరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్‌రావు, కోశాధికారి పాడిశెట్టి విష్ణువర్ధన్, సంస్థ బాధ్యులు ఆచార్య వెల్దండి రవికుమార్, గూడ నరసింహమూర్తి, విప్పనపల్లి రవికుమార్, కొక్కొండ విజయబాబు, పి.రామ్మోహన్, డాక్టర్ కె.అనితారెడ్డి, కాజీపేట పురుషోత్తం, పగడాల సరళ, ప్రగళ్లపాటి రాజ్‌కుమార్, సాగంటి మంజుల, బిటవరం శ్రీమన్నారాయణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

'బీసీ డిక్లరేషన్‌కు భిన్నంగా రాష్ట్ర బడ్జెట్'

మాట్లాడుతున్న చింతకింది కుమారస్వామి

నర్సంపేట, మార్చి 21: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు భిన్నంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. పట్టణంలోని మేరుభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లతోపాటు ఇతర ఆర్థిక, విద్యా, సామాజిక అంశాలపై కాంగ్రెస్ హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల నిధులు కేటాయిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారనారు. కానీ, 2024-25 బడ్జెట్‌లో కేవలం రూ. 9,200 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. బీసీ విద్యార్థుల ఉన్నత విద్య కోసం రూ. 10 లక్షల వరకు పూచీకత్తులేని, వడ్డీలేని రుణాలు అందించాలన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఇల్లందుల సాంబయ్య, బర్ల సందీప్, రామగిరి రవికుమార్, కంద వెంకటేశ్వర్లు, పద్మ, శ్రీలత, స్వప్న, అరుణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గంగదేవిపల్లికి రాజస్థాన్ అధికారుల బృందం


మొక్కలు నాటుతున్న అధికారులు

గీసుగొండ, మార్చి 21: జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిని శుక్రవారం రాజస్థాన్‌లోని పంచాయతీరాజ్ శాఖ కోఆర్డినేటర్ మురారి లాల్‌శర్మ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, కమిటీల పనితీరు, ప్రభుత్వాల సహకారాన్ని వారు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు, మొక్కల పెంపకం, డంపింగ్ యార్డు, హరిత వనాలను సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి వారికి గ్రామాభివృద్ధిని వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో తమ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినట్లు తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం రూ. 10 కోట్ల నిధులు కేటాయించడంతో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకున్నట్లు వివరించారు. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, స్వచ్ఛ భారత్ కన్సల్టెంట్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీవో ప్రభాకర్, ఏపీఎం సురేశ్, ఏపీవో చంద్రకాంత్, శిక్షణ మేనేజర్లు పాల్గొన్నారు.

కాలిబూడిదైన గొర్రెలు

కోటలో దుండగుల దుశ్చర్య

- గొర్రెల షెడ్‌కు నిప్పుపెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు
- 500 గొర్రెలు మృతి.. రూ. 50 లక్షలకు పైగా నష్టం
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీసీపీ

ఖిలావరంగల్, మార్చి 21: గుర్తుతెలియని వ్యక్తులు మూగజీవాలను పొట్టన పెట్టుకున్నారు. దుండగుల దుశ్చర్యకు 500 గొర్రెలు బలయ్యాయి. ఈ ఘటన గురువారం రాత్రి ఖిలావరంగల్‌లో జరిగింది. మిల్స్‌కాలనీ పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, భాస్కరరావుపేట గ్రామానికి చెందిన దుగ్గిరాల లక్ష్మణ్ 23 ఏళ్ల క్రితం కుటుంబ సభ్యులతో వరంగల్‌కు వలస వచ్చాడు. మొదట హమాలీలు పనులు చేస్తూ కుటుంబ సభ్యులను పోషించుకునేవాడు. అనంతరం గొర్రెల పెంపకం ప్రారంభించాడు. ఖిలావరంగల్‌లో పెద్ద షెడ్ ఏర్పాటు చేసుకొని 500 పైగా గొర్రెలను పెంచుకుంటూ వ్యాపారం చేస్తున్నాడు. ఇటీవల కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు 30 గొర్రెపోతులను అపహరించుకుపోయారు. ఈ ఘటన మరువకముందే మరోసారి దుండగులు గొర్రెల షెడ్‌కు నిప్పు పెట్టారు. దీంతో 500 గొర్రెలు మృతి చెందాయి. రూ. 50 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం ఘటనా స్థలాన్ని డీసీపీ సలీమా, ఏసీపీ నందిరాం, సీఐ వెంకటరత్నం, కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్, పశు సంవర్ధక శాఖ, బల్దియా, రెవెన్యూ అధికారులు పరిశీలించారు.

కోనారెడ్డి చెరువులో సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

కోనారెడ్డి చెరువు శిఖం సర్వే

వర్ధన్నపేట, మార్చి 21: కోనారెడ్డి చెరువు శిఖం ఆక్రమణకు గురైందని ఇటీవల బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేయగా, రెవెన్యూ అధికారులు శుక్రవారం సర్వే ప్రారంభించారు. కోనారెడ్డి చెరువు, మత్తడి ప్రాంతం ఆక్రమణకు గురికావడం వల్లే కట్ట తెగిపోతున్నదని గత నెలలో బీఆర్ఎస్ నేతలు కలెక్టర్ సత్యశారదకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ విజయ్‌సాగర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, సర్వే అధికారులు చెరువు విస్తీర్ణంపై సర్వే ప్రారంభించారు. రికార్డుల ఆధారంగా కోనారెడ్డి చెరువు సుమారు 478 ఎకరాల 6 గుంటలు ఉండాలి. అలాగే, చెరువు మత్తడి కూడా రికార్డుల ఆధారంగా కొలతలు వేసేందుకు అధికారులు యంత్రాల సహాయంతో చెరువులో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్‌సాగర్ మాట్లాడుతూ రికార్డుల ఆధారంగా చెరువును సమగ్రంగా సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తామని చెప్పారు. అంతేకాకుండా మత్తడి, ఇతర ఆరోపణలపై కూడా విచారణ జరిపి పూర్తి సమాచారాన్ని బహిర్గతం చేస్తామని తహసీల్దార్ తెలిపారు. ఆయన వెంట సర్వే, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ఎల్ఆర్ఎస్‌లో ఎడిట్ ఆప్షన్

వరంగల్, మార్చి 21: ఎల్ఆర్ఎస్ ఫీజు మదింపులో దొర్లిన తప్పులను సరిచేసేందుకు ఎడిట్ ఆప్షన్ వచ్చేసింది. ఎట్టకేలకు ఎడిట్ ఆప్షన్ రావడంతో ఫీజు మదింపులో దొర్లిన తప్పులను సరిచేసుకునేందుకు పెద్ద ఎత్తున బల్దియా కార్యాలయానికి వస్తున్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ వద్ద బారులు తీరారు. ఎడిట్ ఆప్షన్‌లో ఫీజులోని తప్పులను సరిదిద్దే ఆప్షన్ మాత్రమే ఉంది. పేరు మార్పు, ఇతర అంశాలను సరిదిద్దే అవకాశం లేదని జీడబ్ల్యూఎంసీ అధికారులు తెలిపారు.

సైనిక్‌స్కూల్ విద్యార్థులతో అటవీ అధికారులు

అడవులతోనే మానవ మనుగడ: డీఆర్వో

ఖానాపురం, మార్చి 21: అడవులతోనే మానవ మనుగడ సాధ్యమని డీఆర్వో రీనా అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాకాల బయోడైవర్సిటీ పార్కులో అటవీ శాఖ, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్ విద్యార్థులతో వనదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ రోజురోజుకూ అడవులు అంతరించిపోతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. 33 శాతం ఉండాల్సిన అడవులు 24 శాతానికి తగ్గిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. అడువులతోనే జీవవైవిధ్యం సాధ్యమన్నారు. అడవుల ప్రాధాన్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటి సంరక్షించుకోవాలని కోరారు. గిరగాని సుదర్శన్‌గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, పీఈటీ వెంకటేశ్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన మరో లారీ

ఇద్దరికి తీవ్ర గాయాలు.. దవాఖానకు తరలింపు


క్షతగాత్రులను బయటకు తీస్తున్న పోలీసులు, సిబ్బంది

వర్ధన్నపేట, మార్చి 21: ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టడంతో డ్రైవర్, క్లీనర్‌కు తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వరంగల్ వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న లారీ ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై ఆగింది. దీంతో వరంగల్ నుంచి ఖమ్మం వైపు వస్తున్న యాష్ లారీ వెనుక నుంచి వచ్చి బలంగా ఢీకొట్టింది. దీంతో యాష్ లారీలో ఉన్న డ్రైవర్‌కు బలమైన గాయాలు కాగా, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమీపంలో చెక్‌పోస్టు ఉండడంతో వెంటనే ఎస్సై చందర్‌నాయక్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న ఇద్దరు వ్యక్తులను జేసీబీ సహాయంతో బయటకు తీసి అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

'చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి'

ఖానాపురం, మార్చి 21: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు ఈ నెల 25న తలపెట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఉస్మాన్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తొమ్మిది నెలలుగా జీపీ సిబ్బందికి వేతనాలు అందడం లేదన్నారు. జీపీ సిబ్బంది పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.